కొత్త జీవో తెచ్చే వరకు పోరాటం ఆపేది లేదు

- మూడు రోజులుగా కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసన

ఖలీల్‌వాడి, జూలై 8 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరసన సోమవారం మూడో రోజుకు చేరుకున్నది. జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్‌లో చేపట్టిన నిరసనలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఖైరి దేవగంగు, గౌరవ అధ్యక్షుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రభుత్వం జీవో నంబర్ 10ని విడుదల చేసిందని, దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు రూ. 2 లక్షలు, ఆయాలకు రూ. లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందజేయాలి

- ఇరిగేషన్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

ఇరిగేషన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులు

ఖలీల్‌వాడి/ఎడపల్లి, జూలై 8 : అలీసాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్‌లో పనిచేసే కార్మికులు తమకు వేతనాలు అందజేయాలని సోమవారం ధర్నా చేపట్టారు. జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ సీపీఎం జిల్లా కార్యదర్శులు నూర్జహాన్, రమేశ్‌బాబు మాట్లాడుతూ.. లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులకు వేతనాలు వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వేతనాలు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, మహిపాల్, కార్తీక్, బుచ్చన్న, సందీప్, ప్రవీణ అజయ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో జీపీ కార్మికులు..

బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జీపీ పారిశుద్ధ్య కార్మికులు సీఐటీయూ జిల్లా నాయకుడు జంగం గంగాధర్‌తో కలిసి ఎంపీడీవో శంకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఆరు నెలల వేతనాల బకాయిలు చెల్లించాలని, రూ.5 లక్షల ఇన్సురెన్స్ పథకం అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి కార్మికులు మృతి చెందితే మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల సాయాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు.

28న ఊర పండుగ

సుభాష్‌నగర్, జూలై 8 : ఇందూరు పట్టణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే ఊర పండుగను ఈనెల 28న నిర్వహించనున్నట్లు సర్వసమాజ్ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆషాఢమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం అనాదిగా కొనసాగుతున్నదని, ఊరపండుగలో నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

డిచ్‌పల్లి, జూలై 8 : టీయూలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని (జాతీయ విద్యార్థి దినోత్సవం) ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ కార్యవర్గసభ్యుడు బచ్చనబోయిన శివ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ కృషిచేస్తున్నదన్నారు.

కన్నుల పండువగా జగన్నాథ శోభాయాత్ర

శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, ఇన్‌సెట్‌లో జగన్నాథుడు, బలరామ, సుభద్ర విగ్రహాలు

సుభాష్‌నగర్, జూలై 8 : అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) – ద్వారకానగర్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో జగన్నాథ రథయాత్ర సోమవారం కన్నుల పండువగా కొనసాగింది. ఈనెల 5న కొత్త గంజ్ క్లాక్‌టవర్ సమీపంలో విశాలమైన మండపం పైన జగన్నాథుడు, సుభద్ర, బలరాముల విగ్రహాలను నెలకొల్పి ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కొత్త గంజ్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీచౌక్, పెద్దబజార్, ఆర్‌ఆర్‌చౌరస్తా, పూలాంగ్ చౌరస్తా మీదుగా వినాయక్‌నగర్, భారీ హనుమాన్ చౌక్‌కు చేరుకున్నది. ప్రత్యేక పూజల అనంతరం పూలాంగ్ చౌరస్తా, హైదరాబాద్ రోడ్, పాత కలెక్టరేట్ మీదుగా కొత్తగంజ్, క్లాక్‌టవర్ ప్రాంగణానికి చేరుకున్నది. హరేరామ హరేకృష్ణ నామస్మరణ ప్రధానవీధుల గుండా మార్మోగింది. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శోభాయాత్రలో పాల్గొన్నారు. పల్లకీసేవ అనంతరం ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఇస్కాన్ అధ్యక్షుడు సిద్ధ బలరామ్, వెంకటదాసులతో పాటు ముంబై, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించడంతో పాటు సందర్భంగా పలుచోట్ల ట్రాఫిక్ మళ్లించారు.

'కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి'

ధర్పల్లిలో తహసీల్దార్ మాలతికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

నందిపేట్/ఆలూర్/ముప్కాల్, జూలై 8: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం నందిపేట్ తహసీల్దార్‌కు అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా అందించాలని, కౌలు రైతులకు ఇస్తానన్న రూ.12,500 ఇవ్వాలని, కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ గంగాధర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకుడు హరీశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. ముప్కాల్‌లో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీకాంత్‌కు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నర్సయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

హామీలు అమలుచేయకుండా కాలయాపన..

ధర్పల్లి , జూలై 8 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు అన్నారు. హామలను అమలుచేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ మాలతికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దూషిస్తూ ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా కాలయాపన చేయడం సరికాదన్నారు.

చెరువులో పడి పశువుల కాపరి మృతి

మాక్లూర్, జూలై8: మానిక్‌బండార్ శివారులోని భీమ్ చెరువులో ప్రమాదవశాత్తు పడి పశువుల కాపరి కేశాల సాయినాథ్(30) మృతి చెందినట్లు ఎస్సై సుధీర్ రావు సోమవారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మోపాల్ మండలం కంజర గ్రామానికి చెందిన నాయినాథ్ బతుకుదెరువు కోసం మూడేండ్ల క్రితం మానిక్‌బండార్‌కు వచ్చి పశువుల కాపరిగా పనిచేస్తున్నాడు. ఆదివారం రోజు వారిగా పశువులను మేతకు తీసుకెళ్లిన ఆయన ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. సోమవారం మృతదేహం నీటిపై తేలగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు పనమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

తైక్వాండోలో 'విజయ్' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖలీల్‌వాడి, జూలై 8 : తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 2వ తైక్వాండో చాంపియన్‌షిప్ – 2024 పోటీలను ఎల్‌బీనగర్‌లో మే 26న నిర్వహించారు. క్యాడెట్ విభాగంలో జిల్లాకేంద్రంలోని విజయ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కె. శ్రీమయి ఉజ్వలన బంగారు పతకం, 8వ తరగతి చదువుతున్న ఎస్.విఘ్నేశ్ యాదవ్ కాంస్య పతకం, 7వ తరగతి చదువుతున్న ముత్యాల మిళింద్ 152 సెం.మీ. విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సోమవారం సన్మానించింది.

బాసర ట్రిపుల్ ఐటీకి నల్లవెల్లి విద్యార్థిని

ఇందల్వాయి, జూలై 8 : మండలంలోని నల్లవెల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని స్నేహ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం మాధురి సోమవారం తెలిపారు. స్నేహను ఉపాధ్యాయులు, గ్రామస్తులు సోమవారం అభినందించారు.

సంక్షిప్తంగా..

- **శివాలయాల్లో ప్రత్యేక పూజలు** – సుభాష్‌నగర్, జూలై 8 : ఆషాఢమాసం మొదటి సోమవారం సందర్భంగా నగరంలోని ప్రముఖ శివాలయాల్లో భక్తులు సోమవారం అభిషేకాలు, అన్నపూజలు చేశారు. ఆషాఢంలో శివుడికి అన్నపూజ చేయడంతో వర్షాలు పడి పంటలు బాగా పండుతాయని అర్చకులు తెలిపారు.
- **టీయూలో తీజ్ పండుగ నిర్వహణపై సమావేశం** - డిచ్‌పల్లి, జూలై 8 : టీయూలో తీజ్ పండుగ నిర్వహణపై గిరిజన శక్తి విద్యార్థి సంఘం వర్సిటీ అధ్యక్షుడు శ్రీనూరాథోడ్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. వర్సిటీలో తీజ్ పండుగ నిర్వహణపై విద్యార్థులతో చర్చించారు.
- **కొనసాగుతున్న ఎంఈడీ పరీక్షలు** - డిచ్‌పల్లి, జూలై 8 : టీయూ పరిధిలో ఎంఈడీ మొదటి సెమిస్టర్, డిగ్రీ వన్‌టైమ్ పరీక్షలు సోమవారం కొనసాగాయి. నిజామాబాద్ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో ఉదయం నిర్వహించిన ఎంఈడీ పరీక్షలకు 37 మంది విద్యార్థులకు 27 మంది హాజరయ్యారు. రెండు విడుతలుగా మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన డిగ్రీ వన్‌టైమ్ పరీక్షలకు 309 మంది విద్యార్థులకు 294 మంది విద్యార్థులు హాజరైనట్లు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.
- **డిచ్‌పల్లిలో 'విద్యుత్ ప్రజావాణి'** - డిచ్‌పల్లి, జూలై 8 : డిచ్‌పల్లి ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కొండూర్ గ్రామ రైతులు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎక్కువ మోటర్లు కనెక్షన్లు ఉండడంతో తరుచూ సమస్యలు తలెత్తుతున్నాయని డిచ్‌పల్లి డీఈ ఉత్తమ్ జాడేకు విన్నవించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సాయిలు ఉన్నారు.
- **విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి** -ఆర్మూర్‌టౌన్, జూలై8: పట్టణంలోని అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏడీఈ శ్రీధర్ తెలిపారు. విద్యుత్ సమస్యలుంటే దరఖాస్తు అందజేయాలని ప్రజావాణి కార్యక్రమంలో పరిష్కరిస్తామని అన్నారు. ఎస్ఈ రవీందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.
- **పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి** - సిరికొండ, జూలై 8 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఫిట్‌నెస్‌గా ఉండేలా చూడాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందజేయాలని కోరుతూ ఎంఈవో కార్యాలయంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.
- **పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి** - మాక్లూర్, జూలై 8: అడవి మామిడిపల్లి శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ సోమవారం పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి సెల్‌ఫోన్స్, రూ.14 వేల నగదు స్వాధీనం చేసుకుని మాక్లూర్ పోలీసులకు అప్పగించారు. ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ లస్మన్న, రాజేశ్వర్ సిబ్బంది గజేందర్, అనిల్ ఆజం పాల్గొన్నారు.
- **అనుమతులు తప్పకుండా తీసుకోవాలి**- ఆర్మూర్‌టౌన్, జూలై8: నిబంధనలకు అతిక్రమించి నిర్మించిన భవనాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సోమవారం తనిఖీలు చేసింది. మున్సిపల్ పరిధిలో భవనాలు నిర్మిస్తున్న వారు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
- **ఉద్యోగ అవకాశాలు**- ముప్కాల్, జూలై 8:బాల్కొండ, మెండోరా, ముప్కాల్ మండలాల్లోని మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు, వారి కుటుంబాల్లోని అభ్యర్థులకు శ్రీరాంసాగర్ మహిళా రైతు స్వయం ఉత్పత్తి దారుల కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మెండోరా ఏపీఎం విక్రమ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఈవో, మేనేజర్, అకౌంటెంట్ పోస్టులకు ఈనెల 13న సాయంత్రం 5గం.లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
- **విద్యార్థులకు అవగాహన** - మోర్తాడ్, జూలై 8: స్థానిక కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వివిధ అంశాలపై ఆటపాటలు, నాటికలతో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.
- **వర్షాలు కురవాలని పూజలు**- రెంజల్, జూలై 8: మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం హనుమాన్ ఆలయంలో 24 మంది రైతులు సప్తాహం ప్రారంభించారు. 24 గంటల పాటు నిర్వహిస్తామని వారు తెలిపారు. మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

ఇందల్వాయిలో ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్

ఇందల్వాయి/ రుద్రూర్/ కోటగిరి, జూలై 8 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆశకార్యకర్తలకు ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ సూచించారు. ఇందల్వాయి పీహెచ్‌సీ ఆశ కార్యకర్తలకు నెలవారీ సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, దోమలు వృద్ధి చెందకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే – డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని , వయోవృద్ధుల బీసీ టీకా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ 18 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు సరిపడా మందులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు అక్బర్‌అలీ, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, ఆనంద్, ఉదయ, ఇందిర, స్వర్ణలత, భానుప్రియ, రాధిక, శారద, సుజాత, అరుంధతి, సాయి, వీరకుమారి, అనంత, శోభారాణి, సావిత్రి, శైలజ, భానుప్రియ పాల్గొన్నారు.

రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిపించారు. ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ మాట్లాడుతూ.. దోమల ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనంతలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది దీక్ష, పాఠశాల హెచ్ఎం సుభాష్, పంచాయతీ కార్యదర్శి సోఫీ, అంగన్‌వాడీ టీచర్ సాయి లీల పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవంలో భాగంగా కోటగిరి మండలంలోని ఎత్తొండ హైస్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ అలివేలు, ఎంఎల్‌హెచ్‌పీ హిమాంజలి, ఏఎన్ఎం సరోజ, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, విజయ, ఆశ కార్యకర్తలు స్రవంతి, అరుణ, రుక్మిణి పాల్గొన్నారు. అనంతరం పొతంగల్‌లోని పీహెచ్‌సీలో వన మహోత్సవంలో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- మూడు తులాల బంగారం,
- రూ.50 వేల నగదు అపహరణ

వినాయక్‌నగర్, జూలై 8 : నగరంలోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసిన దుండగులు చోరీకి పాల్పడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంకాలనీలో నివాసముండే ఓ ఇంటి యజమానులు తాళం వేసి ఇతర గ్రామానికి వెళ్లారు. ఆదివారం రాత్రి దుండగులు ఇంట్లోకి చొరబడి, బీరువాలోని మూడు తులాల బంగారు నగలతో పాటు రూ.50 వేల నగదును దోచుకుపోయారు. చోరీ జరిగినట్లు గుర్తించిన బాధితులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్‌టీమ్‌తో ఆధారాలు సేకరించారు. కాలనీలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. దుండగుల ఆనవాళ్లు కనిపించామని తెలిసింది. దీని ఆధారంగా పోలీసులు కేసు దర్యాప్తు చేపడుతున్నారు.

నవీపేటలో రూ. 4 లక్షలు చోరీ

నవీపేట, జూలై 8: మండల కేంద్రంలో సుభాష్‌నగర్, కమలాపూర్ గ్రామాల్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు తాళం వేసిన రెండు ఇండ్లల్లో చోరీకి పాల్పడి నగదు, వెండి తదితర వస్తువులను ఎత్తుకెళ్లారు. బాధితులు స్థానికుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్‌కు చెందిన షేక్ మీర్ హౌసింగ్ లోన్ కట్టేందుకు రూ.4 లక్షల నగదును ఇంట్లోని బీరువాలో దాచి ఉంచి ఇంటికి తాళం వేసి ఈ నెల 6న బంధువుల ఇంటికి కుటుంబసభ్యులతో కలిసి నందిపేట్‌కు వెళ్లాడు. సోమవారం ఇంటికి రాగా ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి ఉంది. బీరువాలోని రూ.4 లక్షల నగదును దొంగలు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. బాధితుడు షేక్ మీర్ నవీపేటలోని ఓ బీడీ కంపెనీలో ప్యాకింగ్ పనులు చేస్తుంటాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై యాదగిరిగౌడ్ డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులను రంగంలోకి దించి వేలి ముద్రలను సేకరించారు.

కమలాపూర్ గ్రామానికి చెందిన గూండ్ల నారాయణ భార్య ఇటీవల మృతి చెందగా గ్రామంలో ఉన్న తన బంధువుల ఇంటికి కుటుంబ సభ్యులు నిద్రకు వెళ్లారు. ఇంటి తాళాన్ని దొంగలు పగుల గొట్టి ఇంట్లోని 12 తులాల వెండి రూ. 12వేల నగదుతో పాటు చేపలు పట్టే వలలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు నారాయణ పోలీస్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

సవరణ

26-07-2024న నిర్వహించబడు ఇ-వేలం కొరకు 25-06-2024న సమస్తే తెలంగాణ మరియు ది సౌత్ ఇండియా టైమ్స్ దినపత్రికలలో ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటనను చూడండి. సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 1) శ్రీ ఒరగంటి గంగ కిషన్, తండ్రి: రాజయ్య (రుణగ్రహీత) మరియు శ్రీ వొరగంటి పద్మ (న్యూటాన్ కామారెడ్డి బ్రాంచి) పేర్లు గల ఇ-వేలం నోటీస్‌లో తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ పేరును www.mstcecommerce.com నుండి https://ebkray.in (PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్)కు మార్చబడినది. మిగిలిన అన్ని ఇతర నియమ నిబంధనలలో ఎలాంటి మార్పు లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అధీకృత అధికారి

పరిశుభ్రత పాటించాలి

మోర్తాడ్, జూలై 8: వానకాలం వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్న భోజన కార్మికులు పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని చౌట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుప్రియ సూచించారు. సోమవారం చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించి కార్మికులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయాలి

నాగాపూర్‌లో మహిళలకు మొక్కలను అందజేస్తున్న ఏపీవో

మోర్తాడ్/ ముప్కాల్, జూలై 8: వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీ చేసి అవి నాటేలా చూడాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ అన్నారు. సోమవారం కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా గ్రామంలోని మహిళా సమాఖ్యలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీవో విద్యానంద్, మహిళా సంఘాల వీవోలు పాల్గొన్నారు.

రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో..

ముప్కాల్ మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు జె.రవి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో గాలిలో కాలుష్యం తగ్గుతుందని హెచ్ఎం అన్నారు. ఉపాధ్యాయులు సామ ప్రసాద్, మల్లేశం, దేవసాయం, మోహన్, గోపి, గంగాధర్, మధార్, అనుపమ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ఆర్మూర్‌టౌన్, జూలై8: హిందీ విద్వాన్, విభూషణ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సెంటర్ నిర్వాహకురాలు డీజే శాంతి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేసినట్లు వైస్ ప్రిన్సిపాల్ దేవారాం సోమవారం తెలిపారు. హిందీ విద్వాన్, భూషణ్ పరీక్షలు రాసేందుకు ఆసక్తి ఉన్న వారు ఈనెల చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సెంటర్ నిర్వాహకురాలు తెలిపారు. వివరాల కోసం 9398479751 నంబరులో సంప్రదించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఈ.గంగాధర్, రాజ్‌కళా, స్వాతి, వనిత, గంగారాం, మురళి, నరేశ్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు ఆరోగ్యంపై అవగాహన

ఏర్గట్ల, జూలై 8: మండల కేంద్రంలోని కేజీబీవీలో బాలికలకు మండల వైద్యాధికారిణి ప్రసన్న ప్రియ, వైద్యుడు శంకర్ సోమవారం ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యులు మాట్లాడుతూ..భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో సుంకరి సంధ్య, వైద్య సిబ్బంది మారుతీ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ పండరి, ఏఎన్ఎంలు ప్రియాంక, లయ, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Filtrator Syndicate

రీజినల్ ఆఫీస్, నిజామాబాద్.
1వ అంతస్తు, కెనరా బ్యాంక్ పైన, కపిల హోటల్ ఎదురుగా, ద్వారకా నగర్, నిజామాబాద్-503 001, ఫోన్: 08462-234402, 234401.

డిమాండ్ నోటీసు

**సెక్యూరిటైజేషన్ అండ